అదనం..మంచి అవకాశం

- అధిక లోడు క్రమబద్ధీకరణకు 50 శాతం రాయితీ
- జూన్ 30వ తేదీ వరకు గడువు
- నియోజకవర్గంలో 94,424 విద్యుత్ కనెక్షన్లు


ఆకుమల్ల సబ్‌స్టేషన్

సంజామల: అవసరానికి మించి విద్యుత్ వాడే విని యోగదారులు.. లోడ్ క్రమబద్ధీకరణ చేసుకునేం దుకు ఏపీఎస్‌పీడీసీఎల్ అవకాశం కల్పించింది. జూన్ 30వ తేదీలోపు క్రమబద్ధీకరణ చేసుకునే గృహ వినియోగదారులకు 50 శాతం రాయితీ అందించ నుంది.

అదనపు లోదు అంటే..?

ఇప్పుడు చాలా మంది ఇళ్లలో ఎయిర్ కండీషనర్లు వాడుతున్నారు. వేసవి కావడంతో విద్యుత్ విని యోగం పెరుగుతుంది. సాధారణంగా గృహాలకు కనెక్షన్ తీసుకునే సమయంలో ఎంత విద్యుత్ వాడ తారో బల్బులు, ట్యూబ్‌లైట్లు, ఫ్రిజ్, మిక్సర్/గ్రైం డర్, వాషింగ్ మెషీన్ తదితరాలకు విద్యుత్ లోడును కిలోవాట్లలో లెక్కించి దాని ప్రకారం సెక్యూరిటీ డిపాజిట్, డెవలప్‌మెంట్ చార్జీలు వసూలు చేస్తారు. అయితే కొంతమంది ఈ ఆర్థిక భారం తగ్గించుకో వడానికి దరఖాస్తులో కేవలం బల్బులు, లైట్లు, మిక్సర్ మాత్రమే చూపిస్తారు. కిలోవాట్ నుంచి రెం డు కిలోవాట్లు పర్మిషన్ తీసుకుంటారు. దాంతో తక్కువ మొత్తంతో కనెక్షన్ వస్తుంది. ఇలా చేయడం వల్ల ఆ వీధిలో ఈ లెక్కల ప్రకారమే అందుకు తగిన సామర్థ్యం కలిగిన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తారు. వాస్తవంగా చూసుకుంటే అన్ని ఇళ్లల్లోను వాషింగ్ మెషిన్లు, గీజర్లు, హీటర్లు, ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఏసీలు వినియోగిస్తుంటారు. దాంతో ఆ ట్రాన్స్‌ఫా ర్మర్‌పై లోడు ఎక్కువై తరచూ ట్రిప్ కావడం, ఒక్కోసారి లోఓల్టేజీ రావడం వంటి సమస్యలు వస్తాయి.

అదనపులోడు వాడితే నేరం

కొన్నేళ్ల క్రితం ఇచ్చిన కనెక్షన్‌లతో పోలిస్తే ప్రస్తుతం మూడు నాలుగు రెట్ల వినియోగం పెరిగింది. విద్యుత్ సిబ్బంది తనిఖీలకు వచ్చినప్పుడు మీ కనె క్షన్ అదనపు లోడు కింద చూపిస్తే అది నేరం అవుతుంది. అధికలోడు చూపించినప్పుడు విద్యుత్ సిబ్బంది జరిమానా విధిస్తారు. అధికలోడు సమ స్యను అధికమించాలంటే క్రమబద్ధీకరించుకో వాల్సిందే.

జూన్ వరకు దరఖాస్తుల స్వీకరణ

గతంలో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సామర్థ్యాన్ని లెక్కించేవారు. ఎక్కువ లోడ్ వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే డెవలప్మెంట్ చార్జీతో పాటు జరిమానా వసూలు చేసేవారు. ఇప్పుడు వినియోగదారుడు స్వచ్ఛందంగా ముందుకు కొస్తే కేవలం రుసుంలో సగం రాయితీగా ఇస్తారు. జూన్ 30వ తేదీ వరకు గడువు ఉంది. ఆ తర్వాత సిబ్బంది తని ఖీలు చేసి జరిమానాలు విధిస్తారు. విద్యుత్ బిల్లులపై ప్రస్తుతం ఎన్ని కిలో వాట్లకు డిపాజిట్ చెల్లించారో ఉంటుం ది. ప్రస్తుతం ఇంటిలో వినియోగిస్తున్న వాటిని లెక్కించి అందుకు అనుగుణంగా డబ్బు చెల్లించాలి. బనగానపల్లె నియోజ కవర్గంలో 94,424 గృహ విద్యుత్ మీటర్లు ఉన్నాయి. అధిక లోడు వాడుతున్న విని యోగదారులు క్రమబద్ధీకరణకు డిమాండ్ నోటీసు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను స్థానిక సబ్ స్టేషన్‌లో అందిస్తే రాయితీ నగదు కట్టించుకుంటారు.

50 శాతం రాయితీతో క్రమబద్ధీకరణ

అదనపులోడు	పాత ధర	తగ్గింపు ధర	రాయితీ(రూ.)
01 కిలోవాట్	2250	1250	1000
02 కిలో వాట్	4450	2450	2000
03 కిలోవాట్	6650	3650	3000
04 కిలో వాట్	8850	4850	4000

బనగానపల్లె నియోజకవర్గంలో విద్యుత్ కనెక్షన్లు

మండలం	విద్యుత్ కనెక్షన్లు(మీటర్లు)
బనగానపల్లె	33,700
కోవెలకుంట్ల	23,900
కొలిమిగుండ్ల	13,328
అవుకు	13,696
సంజామల	9,800


మీటర్ రీడింగ్ తీస్తున్న దృశ్యం

సద్వినియోగం చేసుకోవాలి



గృహ విద్యుత్ వినియోగదారులు 50 శాతం రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. లోడు క్రమబద్ధీకణ చాలా మంచిది. గతంలో వినియోగాన్ని బట్టి విద్యుత్ కనెక్షన్ ఇచ్చారు. కాలనుగుణంగా విద్యుత్ వినియోగం విపరీతంగా పెరి గింది. క్రమబద్ధీకణ చేసుకుంటే లోవోల్టేజీ సమస్యల నుంచి విముక్తి పొందవచ్చు. జూన్ 30వ తేదీ వరకు అవకాశం ఉంది.

–మధుసుదన్ యాదవ్, విద్యుత్ ఏఈ, సంజామల

క్లుప్తంగా

కల్యాణ వైభోగం


సీతారాముల ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకొస్తున్న గ్రామస్తులు

బేతంచెర్ల: మండల పరిధిలోని ఆర్ఎస్ రంగా పురం గ్రామంలో వెలసిన రామాలయంలో చైత్ర శుద్ధ త్రయోదశి సందర్భంగా గురువారం సీతా రాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకొచ్చారు. వేదపండితుడు నరేష్ శర్మ ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించి కల్యాణ వేదికపై కొలు వుదీర్చారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యా లు, భక్తుల రామనామస్మరణ నడుమ ఉదయం 11:45 గంటలకు అభిజిత్ లగ్నంలో స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మద్దిలేటి స్వామి ఆలయ మాజీ చైర్మన్లు ఎల్ల నాగయ్య, నాగేశ్వర్‌రెడ్డి, గ్రామస్తులు రామిరెడ్డి, నాగార్జున్‌రెడ్డి, నాగార్జున పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం


విరాళం అందజేస్తున్న దాత

కోవెలకుంట్ల: మండలంలోని ఎం. గోవిందిన్నె మెట్ట సమీపంలో నిర్మిస్తున్న పంచ మహాయజ్ఞ ముల ఆలయ నిర్మాణానికి గురువారం కోవెల కుంట్లకు చెందిన శ్రీనివాసులు రూ.10 వేల విరాళం అందించారు. దాతకు ఆలయ ధర్మ కర్త, రిటైర్డ్ లైబ్రేరియన్ పల్లె నరసింహారెడ్డి కృ తజ్ఞతలు తెలిపారు. రిటైర్డ్ హెచ్ఎం నారాయ ణస్వామి, ప్రకృతిపీఠం సభ్యులు పాల్గొన్నారు.

ప్రవేశ పరీక్ష 21కి మార్పు

కొలిమిగుండ్ల: స్థానిక మోడల్ స్కూల్‌లో ఆరో తరగతిలో ప్రవేశం కోసం ఏర్పాటు చేసిన ప్రవేశ పరీక్ష ఈనెల 20కి బదులు 21వ తేదీకి మార్పు చేసినట్లు ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి గురు వారం తెలిపారు. ఆదివారం ఈస్టర్ పండుగ కారణంగా విద్యాశాఖ అధికారులు మరుసటి రోజుకు మార్చారని చెప్పారు. మార్పు చేసిన తేదీని విద్యార్థులు గమనించాలన్నారు. ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతుందన్నారు. విద్యార్థులు హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

బనగానపల్లె రూరల్: ఏపీ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశానికి ఈ నెల 20వ తేదీ జర గాల్సిన పరీక్షను 21వ తేదీకి మార్పు చేసినట్లు ప్రిన్సిపాల్ రామలక్ష్మీ తెలిపారు. విద్యార్థులు గమనించాలని కోరారు.

ఆర్.కొత్తపల్లె వీఆర్ఏ మృతి


ఆర్థిక సహాయం అందజేస్తున్న వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు, ఆర్ఐ

బేతంచెర్ల: మండల పరిధిలోని ఆర్.కొత్తపల్లె గ్రామానికి చెందిన వీఆర్ఏ తలారి చిన్నన్న (55) అనారోగ్యంతో గురువారం మృతిచెందా రు. విషయం తెలుసుకున్న ఆర్ఐ హేమంత్ కు మార్ రెడ్డి, వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేష్, రెవెన్యూ సిబ్బంది వీఆర్ఏ ఇంటికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. వీఆర్ఏల సంఘం, తహసీల్దార్ కార్యాలయం తరపున రూ.12 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

15న అప్రెంటిషిప్ మేళా

డోన్ టౌన్: స్థానిక ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 15వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రధాన మం త్రి జాతీయ అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తు న్నట్లు ప్రిన్సిపాల్ ప్రసాద్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఐటీఐ పాసైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జాబ్‌మేళాలో ప్రముఖ కంపెనీలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు ఒరిజినల్ ఎస్ఎస్‌సీ, ఐటీఐ పాస్ సర్టిఫికెట్లతో పాటు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, బ్యాంక్ పాస్‌బుక్, ఆధార్, పాన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, బయోడేటాతో హాజరుకావాలని తెలిపారు. అలాగే ప్రైవేట్‌గా ఐటీఐ పరీక్షలు రాసేందుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రసా ద్‌రెడ్డి తెలిపారు. నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్ సీటీఎస్ కింద ఏఐటీటీలో ప్రైవేట్ అభ్యర్థు లుగా హాజరుకావడానికి అవకాశం కల్పించి నట్లు పేర్కొన్నారు. ఈ నెల 12వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని.. పూర్తి వివరాల కోసం ఐటీఐలో సంప్రదించాలన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

డోన్ టౌన్: ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చలో గావ్ అభియాన్ (పల్లెకు పోదాం) కార్య క్రమం చేపట్టినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు రవికుమార్ తెలిపారు. గురువారం మండలం లోని ఉడుములపాడు గ్రామాన్ని సందర్శిం చారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. గ్రామంలోని చెరువు కాలువలను శుభ్రం చేయించాలని రైతులు కోరారు. అనం తరం అంగన్‌వాడీ కేంద్రం, ఆంజనేయస్వామి ఆలయాన్ని శుభ్రం చేశారు.

ఫుడ్‌కమిషన్ చైర్మన్ తనిఖీలు


అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న విజయప్రతాప్‌రెడ్డి

బనగానపల్లె రూరల్: మండలంలో రెండో రోజు గురువారం ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయప్రతా ప్‌రెడ్డి పలు అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, హాస్టళ్లను తనిఖీ చేశారు. ముందుగా యనకండ్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, ఎంపీపీ పాఠశా లను సందర్శించి పౌష్టికాహారం, మధ్యాహ్నం భో జనం పరిశీలించారు. అక్కడి నుంచి బనగానపల్లె పట్టణంలోని పౌరసరఫరా గిడ్డంగిలో స్టాక్ రిజిస్ట ర్‌ను తనిఖీ చేశారు. అలాగే జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. గత ఏడాది 10వ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిం చడంతో ఉపాధ్యాయులను అభినందించారు. పం చమపేటలోని అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి చిన్నా రుల కోసం తయారు చేసిన పౌష్టికాహారాన్ని రుచి చూశారు. ఆ తర్వాత నందవరం గ్రామంలోని అం గన్‌వాడీ కేంద్రం, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంటన స్త్రీ శిశుసంక్షేమశాఖ పీడీ లీలావతి, తహసీల్దార్ నారాయణరెడ్డి, సీడీపీఓ ఉమామహే శ్వమ్మ, ఎంఈఓ స్వరూప, శ్రీనివాసులు ఉన్నారు.

నాటుసారా స్వాధీనం

అవుకు: మండల పరిధిలోని కొండమనాయునిపల్లె గ్రామంలో 30 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకు న్నట్లు ఏఎస్ఐ లింగమయ్య గురువారం తెలిపారు. గ్రామానికి చెందిన లొటావత్ హనుమంతు నాయక్ అనే వ్యక్తి నాటుసారా అమ్ముతుండగా అతన్ని అరెస్ట్ చేసి సారా స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

ఉసేన్‌స్వామి దర్గాకు పోటెత్తిన భక్తులు



ఉసేన్‌వలిస్వామిని దర్శించుకునేందుకు క్యూలో ఉన్న భక్తులు, ఫతేహాలు సమర్పిస్తున్న భక్తులు

కోవెలకుంట్ల: మండలంలోని రేవనూరులో వెలసిన ఉసేన్‌స్వామి దర్గా గురువారం భక్తులతో పోటెత్తింది. మూడు రోజులపాటు ఏర్పాటు చేసిన హజరత్ ఉసేన్ వలి(రహ) 526వ ఉరుసుకు ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచే కాకుండా వైఎస్సార్ కడప, అనంతపురం జిల్లాలతో పాటు హైదరాబాద్ నుంచి భక్తులు తరలి రావడంతో దర్గా కిటకిటలాడింది. రెండో రోజు దర్గాలో ఉరుసు(మేలా) నిర్వహించారు. భక్తులు పూలదట్టీలు, జెండాలతో ఊరేగింపుగా వచ్చి స్వామి వారికి ఫతేహాలు సమర్పించి మొక్కులు తీర్చుకు న్నారు. దర్గా ఆవరణలో బుధవారం అర్ధరాత్రి నిర్వహించిన ఖవ్వాలి భక్తులను అలరించింది. శుక్ర వారం జియారత్ వేడుకలతో ఉరుసు ముగుస్తుందని దర్గా ముతవల్లి గఫార్‌మియా తెలిపారు. చివరి రోజు దర్గా ఆవరణలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కోవెలకుంట్ల సీఐ హనుమంతునాయక్, రేవనూరు ఎస్ఐ భూపాలుడు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

భూములిచ్చే రైతులకు ఏడాదికి రూ.30 వేలు


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ నరసింహులు

బేతంచెర్ల: ఎకోరెన్ సంస్థ ఏర్పాటు చేయనున్న విం డ్ పవర్ ప్రాజెక్ట్ (పవన విద్యుత్)కు పట్టా, డీపట్టా భూములు ఇచ్చే రైతులకు ఏడాదికి ఎకరాకు రూ. 30 వేలు లీజు చెల్లిస్తారని ఆర్డీఓ నరసింహులు తెలిపారు. గురువారం బేతంచెర్ల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ప్రకాష్‌బాబు, ఎకోరెన్ సంస్థ అధికార ప్రతినిధి వెంకటకృష్ణారావు ఆధ్వ ర్యంలో ముద్దవరం, ముసలాయిచెర్వు, వెంకటగిరి గ్రామ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. రైతులు, సంస్థ ప్రతినిధులు అగ్రిమెంట్ ప్రకారం రైతుల అంగీకా రంతో 30 ఏళ్లకు భూములు లీజు తీసుకుంటార న్నారు. ఏడాదికి రూ. 30 వేలు, రెండేళ్లకు ఒక్కసారి 5 శాతం కలిపి అందజేస్తారని తెలిపారు. అయితే ఇందుకు రైతులు అభ్యంతరం తెలిపారు. ఆ నగదు సరిపోదని.. తమకు పంటల సాగు ద్వారానే ఏడా దికి రూ.40 వేల నుంచి రూ. 50 వేలు ఆదాయం వస్తుందన్నారు.

ఐకమత్యంతోనే సమస్యల పరిష్కారం


సమావేశంలో మాట్లాడుతున్న నాగేంద్రప్ప

డోన్ టౌన్: ఉద్యోగులు ఐకమత్యంగా ఉండి సమ స్యల పరిష్కారం కోసం పోరాడాలని ఏపీ ఉద్యో గుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రప్ప పిలు పునిచ్చారు. డోన్‌లో నిర్మించిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూత న కార్యాలయం ప్రారంభోత్సవానికి గురువారం ఆయ న ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ప్రభుత్వం 12వ పీఆర్సీ ఏర్పాటు, 30 శాతం ఐఆర్, బకాయిల చెల్లింపు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డోన్ తాలూక కార్యదర్శి సునీల్, కోశాధికారి లక్ష్మణ్‌నాయక్, జిల్లా కమిటీ సభ్యులు ఫకృద్దీన్, కృష్ణకుమార్, శంషాద్‌బేగం, అబ్దుల్ గఫూర్, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో తల్లీబిడ్డ ఆరోగ్యం


గర్భిణులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

బేతంచెర్ల: తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే గర్భి ణులు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకో వాలని వైద్యురాలు ప్రియాంక అన్నారు. గురు వారం పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్– 3లో ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వైద్య పరీ క్షలు చేశారు. గర్భిణులు ఆరోగ్యం, తీసుకోవాల్సిన ఆహారంపై సూచనలు చేశారు.

కొండకు నిప్పు


అవుకు టన్నెల్స్ సమీపంలోని కొండలో చెలరేగుతున్న మంటలు

అవుకు: గుర్తు తెలియని వ్యక్తులు కొండకు నిప్పు పెట్టడంతో మంటలు చెలరేగాయి. అవుకు టన్నెల్స్ సమీపంలోని కొండపై ఉన్న కదిరి నర సింహ స్వామి ఆలయ సమీపంలో గురువారం మధ్యాహ్నం కొందరు నిప్పు పెట్టారు. సాయం త్రానికి మంటలు పెద్దగా మారి కొండ మొత్తా నికి పాకింది. ఎండ తీవ్రత, ఎండి చెట్లు ఉం డడంతో మంటలు వేగంగా వ్యాప్తి చెందుతు న్నాయి. మంటలు అధికంగా ఉండడంతో ఆ పరిసరాలకు వెళ్లడానికి కూడా ఎవరూ సాహసిం చడం లేదు.

అర్బన్ హెల్త్ సెంటర్‌లో అన్నదానం


అన్నం వడ్డిస్తున్న వైద్యురాలు, లయన్స్ క్లబ్ సభ్యులు

బేతంచెర్ల: సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని వైద్యురాలు ప్రియాంక అన్నారు. గురువారం పట్టణంలోని డ్రైవర్స్ కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్‌లో దాత బండకాటి చంద్రశేఖర్ రెడ్డి సహకారంతో లయన్స్ క్లబ్ సభ్యులు రోగులు, గర్భిణులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సాంబ శివారెడ్డి, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యకరం


మాట్లాడుతున్న వ్యవసాయాధికారి

అవుకు: రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేలా వ్యవసాయ సిబ్బంది కృషి చేయాలని మండల వ్యవసాయాధికారి అబ్దుల్ హక్ అన్నారు. అవుకు వెలుగు కార్యాలయంలో వ్యవసాయ, అనుబంధ శాఖ, వెలుగు సిబ్బందితో గురువారం ప్రకృతి వ్య వసాయ కార్యాచరణ ప్రణాళికపై సమన్వయ స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ.. వ్యవసాయంలో రైతులు ఎక్కువ గా రసాయన మందులు, పురుగు మం దులు వి నియోగిస్తున్నారని తెలిపారు. దీని వల్ల ఆహార ధాన్యాలు, కూరగాయలతో పాటు భూమి కూడా కలుషితమై మానవాళి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోందని తెలిపారు. రాబోయే కాలంలో జరిగే అనర్థాలను ఆపివేయాలంటే ఇప్పటి నుం చే బీజంవే యాలని చెప్పారు. అందరూ సమష్టిగా ప్రతి రైతు ను కలిసి ప్రకృతి వ్యవ సాయం వల్ల కలిగే ప్ర యోజనాలపై అవగాహన కల్పించాలన్నారు. ఉ ద్యానాధికారి రఘువరణ్, ప్రకృతి వ్యవసాయ ఎన్ఎఫ్ఏ రామక్రిష్ణ, ఏపీఎం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సిమెంట్ బెంచీల విరాళం

డోన్ టౌన్: పట్టణ సమీపంలోని పాతబుగ్గ రామలింగేశ్వరస్వామి, ఆంజనేయస్వామి ఆల యాలకు ఆవోపా అధ్యక్షుడు మాకం కృష్ణకిషోర్ జ్ఞాపకార్థం గురువారం రెండు సిమెంట్ బెంచీ లను విరాళంగా అందజేసినట్లు ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మాకం రంజిత్, జొన్నల గడ్డ శ్రీనివాసులశెట్టి తెలిపారు. భక్తుల సౌక ర్యార్థం వీటిని అందజేసినట్లు చెప్పారు.

గర్భిణులకు అన్నదానం

ప్యాపిలి: మండల పరిధిలోని జలదుర్గం పీహెచ్‌సీలో గురువారం వైద్య పరీక్ష లకు వచ్చిన గర్భిణులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సొసైటీ ఫర్ వర్కింగ్ ఎడ్యుకేషనల్ ట్రెనింగ్ హ్యూమన్ ఆక్టివిటీస్ స్వచ్ఛంద సంస్థ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సుమారు 80 మంది గర్భిణులకు భోజన సౌకర్యం కల్పించారు. సంస్థ నిర్వాహకుడు కొం డా లోకేశ్ రావు మాట్లాడుతూ..దాతలు ముందుకొచ్చి ఇలాంటి కార్యక్రమా నికి తోడ్పాటు అందించాలని కోరారు. సంస్థ నిర్వాహకులను వైద్యాధికారిణి కిశ్వర్ సుల్తానా అభినందించారు.


గర్భిణులకు భోజనం వడ్డిస్తున్న సంస్థ సభ్యులు

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



కోవెలకుంట్ల, డోన్ ఆర్టీసీ డిపోల ఎదుట నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

కోవెలకుంట్ల: ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్లు నెరవే ర్చాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ జిల్లా కార్య దర్శి శివరాం అన్నారు. గురువారం స్థానిక డిపో గేటు ఎదుట ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. 1/2019 సర్క్యులర్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, అక్రమ సస్పెన్షన్లు రిమూవల్స్‌ను ఆపాలని, నాలుగేళ్లుగా నిలిచిపోయిన పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని కోరారు. గ్యారేజి ఉద్యోగుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగు లకు అనారోగ్య సెలవులకు సంబంధించి పూర్తి వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో ఆ యూనియన్ నాయకులు నరసింహులు, కాశన్న, గుర్రప్ప, వెంకటేశ్వర్లు, ఎంపీకేరెడ్డి, పీఏఖా న్, ఎంవీఎస్ రెడ్డి, శ్రీదేవి, లక్ష్మి పాల్గొన్నారు.

డోన్ టౌన్: పట్టణంలో ఆర్టీసీ ఉద్యోగులు గురువారం ఆందోళన నిర్వహించారు. నేషనల్ మజ్దూర్ యూని యన్ పిలుపు మేరకు యూనియన్ అధ్యక్ష, కార్యద ర్శులు సుదర్శనరావు, బాల మద్దయ్య ఆధ్వర్యంలో డిపో గేటు ఎదుట నిరసన తెలిపారు. ఆర్టీసీలో అక్రమ సస్పెన్షన్స్, రిమూవల్స్, మహిళా ఉద్యోగులకు పిల్లల సంరక్షణ సెలవులు తదితర డిమాండ్‌లను పరిష్కరిం చాలని చేశారు. 1/2019 సర్క్యులర్‌ను అమలు చేయా లన్నారు. గతంలో మాదిరిగా అనారోగ్యంతో బాధపడే వారికి పూర్తి వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. శుక్రవారం ధర్నా ఉంటుందని.. కార్మికులు సహకరిం చాలని కోరారు. యూనియన్ నాయకులు మల్లికా ర్జున, మాధవస్వామి, శ్రీరామ కేశవులు, రామకృష్ణ, సమీర్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్ష


బ్రహ్మోత్సవాల లగ్నపత్రికను చూపిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కోవెలకుంట్ల: పట్టణంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సహిత పాండురంగ విఠలేశ్వరస్వామి బ్రహ్మోత్సవా లను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ వెంకటసుబ్బారెడ్డి(గుండయ్య) కోరారు. గురువారం సాయంత్రం బ్రహ్మోత్సవాల నిర్వహ ణపై ఆలయ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మే 7వ తేదీ నుంచి 17వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. 11 రోజుల పాటు జరిగే ఉత్సవాలను ఘనంగా నిర్వహించేం దుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులు బీవీ ప్రసాదరెడ్డి, కానాల రవీంద్రనాథరెడ్డి, గడ్డం రామకృష్ణారెడ్డి, గడ్డం నాగే శ్వరరెడ్డి, సహదేవరెడ్డి, రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి, అమర్నాథరెడ్డి, బాలాజీసింగ్ పాల్గొన్నారు.

ప్యాపిలిలో తాగునీటి ఎద్దడి

- సమ్మెలోకి వెళ్లిన వర్కర్స్
- ఆరు నెలలుగా అందని వేతనాలు


ప్యాపిలిలో నంద్యాల నీటి పథకం సంపు

ప్యాపిలి: వేసవిలో ప్యాపిలి పట్టణానికి కల్పతరువులా ఉన్న నంద్యాల నీటి పథకం ఆగిపోయింది. ఆరు నెల లుగా వేతనాలు ఇవ్వకపోవడంతో ఆ పథకంలో పని చేస్తున్న వాటర్ వర్కర్స్ సమ్మెలోకి వెళ్లారు. దీంతో ప్యాపిలి పట్టణానికి రెండు రోజులుగా నంద్యాల నీటి పథకం నుంచి నీటి సరఫరా ఆగిపోయింది. ఫలితంగా పట్టణంలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. నంద్యాల నీటి పథకంలో పామిడి నుంచి ప్యాపిలి వరకు మొత్తం 22 మంది వాటర్ వర్కర్స్ పని చేస్తున్నారు. వీరికి నెలకు రూ. 10 వేలు చొప్పున కాంట్రాక్టర్ వేతనాలు ఇస్తు న్నారు. అయితే ఆరు నెలలుగా వేతనాలు అందక వాటర్ వర్కర్స్ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తమ వేతనాలు చెల్లించాల్సిందిగా కాంట్రాక్టర్‌ను కోరితే అదిగో..ఇదిగో అంటూ కాలయాపన చేస్తు న్నట్లు వాటర్ వర్కర్స్ వాపోతున్నారు. వేతనాలు అం దక ముఖ్యమైన పండుగ దినాల్లో కూడా ప్రజలకు నీటి ఇబ్బందులు తెలియనివ్వక తాము మాత్రం పస్తులు ఉన్నామని వాటర్ వర్కర్స్ తెలిపారు. ఇప్పటికైనా అధి కారులు స్పందించి తమకు ఆరు నెలలుగా రావాల్సిన వేతనాలు ఇప్పించే ఏర్పాటు చేయాలన్నారు. ఈ విష యమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మనోహర్‌ను వివరణ కోరగా కాంట్రాక్టర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరి స్తామని తెలిపారు.